## శ్రీ వాసవి సేవ అన్న ప్రసాదం కమిటీ పర్యవేక్షణలో దాతల సహాయంతో 300 మందికి భోజనాల పంపిణీ కార్యక్రమం





జనసముద్రంన్యూస్, నవంబర్ 16,
మాచర్ల నియోజకవర్గం.

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణములోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీవాసవిసేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో (16.11.24) శనివారం 300 మందికి భోజనాల పంపిణీ కార్యక్రమానికి సహకరించిన దాతలు చీతిరాల వెంకట రామాంజనేయులు ధర్మపత్ని కళ్యాణి కుమారి, దేవతి వెంకట కామేశ్వరరావు ధర్మపత్ని విజయలక్ష్మి, కొల్లా సాంబశివరావు ధర్మపత్ని వెంకటరమణ, వుటుకూరి నాగేశ్వరరావు ధర్మపత్ని పేరమ్మ, జక్కా శివరామకృష్ణ ధర్మపత్ని నాగేశ్వరి, నాదెండ్ల అంకారావు ధర్మపత్ని లక్ష్మీ లావణ్య అన్నప్రసాద కార్యక్రమానికి సహకరించడం జరిగినది. ఈ నారాయణ సేవ కార్యక్రమంలో అన్న ప్రసాదం కమిటీ కన్వీనర్ భవిరిశెట్టి రామారావు, భవిరిశెట్టి గురవయ్య, వాసవి సేవాదళ్ మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి చిన్ని లక్ష్మి , ట్రెజరర్ మాడిశెట్టి పుష్పలత, కన్వీనర్ భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, ఊటుకూరి వాణి, పల్లా పద్మ, బచ్చు నాగమణి, కొత్త అనూష, వూటుకూరు విజయ తదితరులు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగకు గజమాలతో ఘన సత్కారం బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం శిరిశాల రాంబాబు

జనసముద్రంన్యూస్, నవంబర్ 16,అనంతపురం జిల్లా : లలిత కళాపరిషత్ నందున మాదిగల ఆత్మీయ సదస్సు లో అనంతపురం కు విచ్చేసిన మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారికు గజమాల వేసి మర్యాదపూర్వకంగా ఘన స్వాగతం పలికిన బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం అనంతపురం జిల్లా నాయకులు శిరిశాల అంజి శిరిశాల రాంబాబు ఈ కార్యక్రమంలో శిరిశాల మల్లికా బలగొల్ల చిన్న మారెన్న మోతి దస్తగిరి బలగొల్ల కుళ్లాయప్ప శిరిశాల శేఖర సిరిగిరి సూరి జమ్మయ్య రాజు మాధవ మురళి మోతి ఎర్రిస్వామి నారాయణస్వామి మోతి కుళ్లాయప్ప రమణ లోకేష్ రాజేష్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు



## తానీషా ప్రభువుల రహస్య భాండాగారం.. నాటి గోల్కొండ వైభవానికి నిదర్శనం జన్నాయిగూడ దుర్గం

తెలంగాణ సంస్కృతి, చారిత్రక వైభవానికి అద్దంపట్టే కట్టడాలు దుర్గాలు, కోటలు కోకొల్లలు. రాజులు, రాజ్యాలు, అంతరించినా అల నాటి వారి వైభవాన్ని కళ్లకు కదుతున్నాయి. ఆయా కోటలు, కళా పోషకులైన రాజులెందరో శిల్పకళను ఆదరించి, అపూర్వ కళా సంపద తో కట్టడాలు నిర్మించారు. "హిందు, ముస్లిం మతసామ రస్యానికి స్వర్ణయుగంగా ఘనతకెక్కిన కుతుబ్షాహీల పాలనాకాలన్నీ సజీవంగా కళ్ల ముందు నిలిపేదే మహేశ్వరం మండలం కొంగరరావిరాల సమీపంలోని జన్నాయిగూడ దుర్గం. దీన్ని శివాజీ దుర్గంగా కూడా పిలుస్తుంటారు. గోల్కొండ చివరి నవాబు తానీషా కొలువులో ప్రధాన మంత్రి, సేనాధిపతులుగా పనిచేసిన అక్కన్న, మాదన్నలు ఈ దుర్గాన్ని నిర్మించినట్లు స్థానికులు పేర్కొన్నారు. జెన్నాయిగూడ దర్గం లోని కట్టడాలు, రహస్యగదులు, సైనిక స్థావరాలు, దేవా లయం చూపరులను మంత్రముగ్ధులను చేస్తాయి. అక్కన్న. మాదన్నలు గోల్కొండ రాచవ్యవహారాలను చూస్తూనే వారానికి ఒకటి రెండుసార్లు ఇక్కడికి వచ్చివెళ్లే వారని ప్రతీతి. ఔరంగజేబు దక్కన్ పై దండయాత్ర చేసి గోల్కొండ కైవసం చేసుకో వటానికి ప్రయత్నించటంతో తానీషా కోలు వులో ఉన్న అక్కన్న-మాదన్నలు గోల్కొండ కోటను పటిష్టం చేయటమే గాక మరాఠవీరుడు ఛత్రపతి శివాజీని గోల్కొండకు ఆహ్వానించటం జరిగింది. అనంతరం శివాజీ శ్రీశైలం దర్శనానికి వెళ్లే మార్గంలో అతని రాకకు చిహ్నంగా ఇక్కడ దుర్గాన్ని నిర్మించటం జరిగిందని పలువురు పేర్కొనడం గమనార్హం.

జన్నాయిగూడలోని దుర్గం రహ స్యసంపద దాచిన ప్రదేశంగా కూడా పేర్కొంటారు. చుట్టూ సైనికులు రహస్య గదుల్లో కాపలా ఉండే విధంగా వృత్తాకారంగా, ఢిల్లీలోని పార్లమెంటు భవనం నమూనాలో దీని నిర్మాణం చేపట్టారు. ఇదే దుర్గంపై తదనంతర కాలంలో లక్ష్మీనృసింహస్వామి అలయాన్ని కూడా నిర్మించారు. ఈ దుర్గం, దాని సమీపంలో నిర్మించిన కోనేరు, స్నానఘట్టాలు, రాచరికపు రాణివాసపు వైభవాన్ని చాటి చెబుతున్నాయి. ఎత్తైన ప్రదేశంలో. దుర్గాన్ని నిర్మించటం దానికి ఎదురుగా ఒక బండరాయిపై ఒక పక్షి(నెమలి అకా రంలో) బొమ్మ" చెక్కబడి ఉండటంతో ఈ దుర్గంలో అపార ధనసంపదను తానీషా కాలంలో అతని





నమ్మకస్తులైన అక్కన్న, మాదన్నల ద్వారా నిక్షిప్తం చేయబడినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎక్కడ చారిత్రక కట్టడాలు నిర్మించినా శిలాశాసనాలు గాని, తామ్ర శాసనాలు, గాననీ , ఫర్మానాలుగాననీ ఉంటాయి కానీ ఇంతటి చారిత్రక నేపథ్యం ఉన్న ఈ దుర్గం వద్ద ఎలాంటి శాసనాలు, ఆధారాలు లేకపోవటం వేనక రాచరికపు కాలంలో రహస్యంగా ధనాన్ని దాచి పెట్టి ఉంటారనే వాదనకు బలం చేకూరుతుంది.

చారిత్రక జన్నాయి. గూడ దుర్గంలో ధనరాశులు ఉండ వచ్చునని కొంత మంది గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపినా, మూల విగ్రహం కింద ఉన్న బండరాయిని తొలగించారే తప్ప, దుర్గాన్ని తవ్వి తీసే శక్తి లేక వదిలివేశారు.

శివాజీ దుర్గంపై నెలకొన్న లక్ష్మీనృసింహ్మా స్వామి పేరువ ఉన్న 838.12 ఎక రాల భూమిని ఫ్యాబ్ సిటీకి కేటాయించటం జరిగింది. గతంలో ఈ భూమిలో 150 ఎకరాల 88ఇ కింద 60 ఎకరాలు సీలింగ్ కింద పేదలకు పంపిణీ చేశారు. మిగతా భూమి ఆలయం పేరునే ఉండేది.

దేవాలయభూములను ఫ్యాబ్సిటీకి కేటాయించటంపై జన్నాయిగూడ గ్రామాన్ని కూడా అదృశ్యం చేయటానికి కుట్రలు జరిగాయి. దుర్గానికి నాలుగు దిశలలో నాలుగు ద్వారాలు ఉన్నా ఉత్తర ద్వారం నుంచే దుర్గంపైకి ఎక్కటానికి మార్గం, దాని ఎదురుగా బండరాయిపై పక్షిబొమ్మ ఉండటా నికి ఏదో బలమైన కారణం ఉంటుందని స్థానికులు భావిస్తు న్నారు. దుర్గం చుట్టు భూగర్భగృహాలు, దుర్గంపై దేవాలయం నిర్మాణం ప్రత్యేకతను సంతరించుకుంది.

నిజాం సంస్థానంలో 'సుప్రసిద్ధులైన చందులాల్ ఈ దుర్గా నికి, ఆలయానికి అభిమాని, దుర్గంపై ఉన్న ఆలయం నిత్యపూ జల కోసం 838.12 ఎకరాల భూమిని ఇచ్చి వారి ఎస్టేట్లో అకౌంటెంట్ గా పనిచేస్తున్న విఠల్ శ్యామ్ రావ్ ను ఆలయ 'ముత వల్లి'గా నియమించారు. 'విఠల్ శామ్ రావు ఆ భూమిని అను భవిస్తూ దేవాలయంలో నిత్యపూజలు నిర్వహించేవారు. శ్యామ్ రావు తన మిత్రుడైన దేవిశంకర్ తో కలిసి తరుచుగా జన్నాయిగూడ దుర్గంవద్దకువచ్చిదేవాలయాన్ని దర్శించుకునేవారు. దేవీశంకర్ ఎక్కడి నుంచో హైదరాబాద్ కు వచ్చి స్థిరపడిన సంపన్నుడు. వీరికి చాలా ఆవులుండేవి. విఠల్ శ్యాం రావు అనుమతితో దేవీశంకర్ తన ఆవులను ఆలయభూముల్లో మేపుకునుచుండేవాడు. కొన్నాళ్ల తర్వాత ఈ భూమిని మొత్తం దేవీశంకర్ కొన్నాడు. నిజాం ప్రభుత్వం ఆ పట్టాను రద్దుచేసినా తన పలుకుబడితో పట్టాదారుగా వ్యవహరించాడు. చివరికి నాటి రెవెన్యూ మంత్రి కొండా వెంకట్ రంగారెడ్డి దేవా లయ ఆస్తిని తన స్వంత ఆస్తిలో కలుపుకొను అధికారం నిజాం నవాబుకు కూడా లేదని, పట్టాదేవుని పేర బహల్ అని, అప్పటి వరకు ఖబ్జా బహల్ అని కూడా తేల్చి చెప్పాడు. దానికి వ్యతిరేకంగా పలు వురు పోరాటం కొనసాగించారు. 1980లో మొదటిసారిగా కీ.శే.లక్కరాజు నరహరిరావు అధ్యక్షుడిగా ఆలయట్రస్టుబోర్డు ఏర్పాటు అయింది. అప్పటికి దుర్గం, దేవాలయం శిథిలావస్థకు చేరుకుంది. చివరికి దేవాలయం భూములు మొత్తం ఫ్యాబ్సటీకి కేటాయించటం జరిగింది. 38/ఈ సీలింగ్ ద్వారా భూములు అనుభవిస్తున్న పేదలకు కూడా న్యాయం జరగలేదు. ఇంత చారిత్రక నేపథ్యం ఉన్న దుర్గాన్ని, ఆలయాన్ని పునరు ద్దరించవలసిన బాధ్యత నేటి ప్రభుత్వంపైన ఉంది.

కట్టె కొమ్ముల జగన్ రెడ్డి
స్వతంత్ర జర్నలిస్ట్